




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 13 మే 2025


# గత ధరణి లో సాంకేతిక నిషేధిత భూమి

## నేటి భూ భారతిలో రైతు సొంత భూమి

- ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి.
- సంతోషం వ్యక్తం చేసిన రైతు ,రైతు కుటుంబ సభ్యులు.

మిగతా 8లో



# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు





- ఎన్ హెచ్-65 విస్తరణపై సమీక్ష సమావేశం
- బిహెచ్ఈఎల్ రోడ్ నుంచి పోతారెడ్డిపేట వరకు హైవే విస్తరణ.ఎంపీ రఘునందన్ రావు

మిగతా 5లో

# పలు పరిశ్రమల నిర్వాకం

- వాతావరణం లోకి విషవాయువులు విడుదల
- స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా వాయు కాలుష్యం, రసాయన విశా వాయువులను వాతావరణం లోకి విడుదల చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష వాయువులు గాల్లోకి చేరి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమల వ్యవహారంపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాతావరణం లోని మార్పులు అదులుగా చేసుకొని పరిశ్రమల యజమాన్యం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగ మండిపడుతున్నారు. పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు, స్థానిక ప్రజలకు ముక్కుపూటలు అదిరేలా వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారు.విషవాయువులు వ్యాపించాయని తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల పై పిసిబి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.



# అమరవీరుల స్థూపం నిర్మాణం కోసం స్థలం పరిశీలన



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....అమరవీరుల స్తూపం నిర్మాణం కొరకు జిల్లా కేంద్రంలో స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీ- రుల స్థూపం నిర్మాణం కొరకు.టీచర్స్ కాలనీ 145 సర్వే నెంబర్ , హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ 77 సర్వేనెంబర్ గల ప్రభుత్వ స్థలాలను. హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, మెదక్ డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ ,ఆర్ ఐ లక్ష్మణ్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం వారిని నిత్యం స్మరించుకునేందుకు వీలుగా మెదక్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 145 సర్వేనెంబర్ టీచర్స్ కాలనీ ఏరియాలో గల ప్రభుత్వ స్థలం సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

- నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు
- ఎస్సీ కాలనీ నీటి సమస్యపై సత్వర పరిష్కారానికి చర్యలు.

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 8లో



# ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం అభిషేకం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం కొల్చారంలో రేణుక ఎల్లమ్మ ఐదో వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున రేణుక ఎల్లమ్మ తల్లికి అభిషేకం నిర్వహించి కళ్యాణం ఘనంగా నిర్వహించారుశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో



పాల్గొన్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ కొల్చారం



మండల అధ్యక్షుడు హరీష్ సీనియర్ నాయకులు వెల్మకన్న తాజా మాజీ సర్పంచ్ రాజేందర్ , సీనియర్ నాయకులు నారాయణరెడ్డి , గుండం శంకర్ నగేష్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మండల్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పూల్సింగ్ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవి బిజెపి నాయకులు సంతోష్ అరుణ్ సంగమేశ్వర్ కురుమ మల్లయ్య , సం గమేశ్వర్,అంజి బిజెపి నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమల స్వామిని దర్శించుకున్న మాధవనంద సరస్వతి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీ తిరుమల స్వామి ఆలయాన్ని సోమవారం తోగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి ఆలయంలోని వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ, ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి, డైరెక్టర్ బజా రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు గ్రామస్తులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. దోమడుగు గ్రామంలో దేవతామూర్తుల, ఊరేగింపు ప్రత్యేక పూజలు, హెూమాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు, బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో దేవాలయాల విగ్రహ ప్రతిష్టలు చేపట్టాం, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పక్క ఏర్పడుతుంది అని ఆయన తెలిపారు, గ్రామాల్లో



దేవాలయల మందిరాలు ఎన్నో ఏర్పాటు చేసాం అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో దోమడుగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

మద్దూరు/మేజర్ న్యూస్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ షీ టీం బృందం సోమవారం మద్దూరు మండలంలో లద్నూర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం బృందం వారు మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై సైబర్ నేరాల పై సోషల్ మీడియా అపరిచిత వ్యక్తుల గూర్చి ఉపాధి కార్మికులు పని చేసే ప్రదేశం వద్దకు వెళ్లి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని ఎవరైనా బ్యాంకు అధికారులని ఫోన్ చేస్తే బ్యాంకు డీటెయిల్స్ ఎవరికి తెలపకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వారిని నమ్మవద్దని గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాం అది ఇస్తామని కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని మోసం చేసే వారు ఉంటారని వారి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు మహిళ రక్షణకు ఉన్న చట్టాల గురించి షీ టీం నిర్వహిస్తున్న విధుల గురించి సేటియం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చని అంశాలపై



అవగాహన కల్పించినట్లు తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని స్కూలుకు వెళ్లే పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని గ్రామస్తులకు సూచించారు. పిల్లలు వేసే కాలం అయినందున ఎటుపడితే అటు ఈతకు పంపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ పరుశరాములు, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన తహసిల్దార్



రేగోడు మేజర్ న్యూస్: కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ దత్త రెడ్డి 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఒక లక్ష116 రూపాయల చెక్కులను తాహసిల్దార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు భాయ్, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు పిర్యా నాయక్, ఏఎంసి డైరెక్టర్ ఫజిల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనకి చేసిన తహసిల్దార్



రేగోడు మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దత్త రెడ్డి సోమవారం రేగోడులో ఐకెపి ఎపిఎం సంగీత తో కలిసి పరిశీలించారు. తహసిల్దార్ మాట్లాడుతూ రైతులుకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని తూకం వేసుకోవాలని తారుగు తీయవద్దని తాహసిల్దార్ పేర్కొన్నారు.

## అన్నమాచార్య విగ్రహాన్ని ఆవిష్కరించిన : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి




తోగుట,మేజర్ న్యూస్ : అన్నమాచర్య విగ్రహాన్ని మండల పరిధిలోని వెంకట్రావుపేట లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడు స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి టిటిడి మెంబర్ గా ఉన్నప్పుడు దళిత గోవిందం దేవాలయాన్ని ఏర్పాటు చేసి అన్నమాచార్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నమాచార్య జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. అన్నమాచార్య సేవలు మరువలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాందారి లత, నరేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉపాధ్యక్షులు అనిలల్, రవీందర్, నర్సింలు గౌడ్,మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాగాల కొండల్ రెడ్డి,ఎన్నం భూపాల్ రెడ్డి, బుస నిరంజన్ రెడ్డి, దేవునూరి పోచయ్య, పంది రాజు,బేజనమైన రాములు,గ్రామ పార్టీ అధ్యక్షులు ఒలపు నారాయణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన
## హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి సదానందం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా సదానందం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధ ను ఆయన కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సిపి ఆయనను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు . గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని తెలిపారు . అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు



తీసుకోవాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.



# గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటన సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి రంగీలా చౌరస్తాలో ఈ నెల 11 న రాత్రి 12 గంటల సమయంలో నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ పోతున్న క్రమంలో మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టినట్లు తెలిపారు. ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. వ్యక్తిని గుర్తుపట్టడానికి కుడి చేతి పైన లవ్ సింబల్ గల టాటూ కలదు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో వెంటనే సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. 87126 67314,, 8712667451 మొబైల్ నంబర్లకు సమాచారం అందజేయాలని సూచించారు.

# నేల పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించాలి




అక్బర్ పేట భూంపల్లి , మేజర్ న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం తో పాటు మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని సోమవారం రోజున వ్యవసాయ పరిశోధన స్థానం మరియు వ్యవసాయ పోలిటెక్నిక్, తోర్నల వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత, డా. డి. శ్వేత రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. యూరియా వాడకాన్ని తగ్గించడం వల్ల సాగు ఖర్చును ఎలా తగ్గించుకోవచ్చో రైతులకు తెలియజేసారు. సమతుల్యమైన ఎరువుల వినియోగం, నేల పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం, అవసరం మేరకు రసాయనాలను వినియోగం, సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు, పురుగు మందులు వాడాలని, సమగ్ర సస్యరక్షణ పద్దతులు పాటించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజా మాట్లాడుతూ పంట మార్పిడిలో భాగంగా యాసంగికి వరికి బదులు పెసర, మినుము, ప్రొద్దుతిరుగుడు, వేరుశనగ, జొన్నలు ,కూరగాయలు పండించి సుస్థిర ఆదాయం పొందవచ్చని తెలిపారు. వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, బిందు సేద్యం, తుంపర సేద్యం పద్ధతి ద్వార నీటి యాజమాన్యం చేసినట్లైతే 15 నుంచి 30% నీటిని ఆదా చేయవచ్చని వివరించారు. చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించి, పర్యావరణాన్ని కాపాడలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అధితిదిగా విచేసిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వేంకటయ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖ శాస్త్రవేతల సూచనలు అనుసరించి అధునాతన పద్ధతిలో వ్యవసాయం చేపట్టి సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులను కోరారు.




దుబ్బాక ఎ.డి.ఎ మల్లయ్య మాట్లాడుతూ రైతులు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు కొనుగోలు చేసినపుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవడం వల్ల కష్టకాలంలో నష్ట పరిహారం ఎలా పొందవచో తెలిపారు. రమేష్, హార్టికల్చర్ అధికారి ఆయిల్ పామ్ పంటలో సాగు అవసక్యత చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ కైలాసం ,మండల వ్యవసాయ అధికారి సత్యన్వేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు 61 మంది రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం




మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఉపాధ్యాయ బృందం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తస్మియా,ఐశ్వర్య, అశ్విని, రిషిక, శివాని, లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ హేమలత గ్రామ మాజీ సర్పంచ్ కంటారెడ్డి జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి లు మాట్లాడుతూ పాఠశాల చాలా సంవత్సరాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అని అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విభాగంలో తస్మియా 541 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని తల్లిదండ్రులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సి ఏ జేబా తబస్సుమ్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ దామెర మల్లేశం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ లో యోగ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ సాంగని యాదగిరి యోగా, ఆటలు,పాటలు,వినూత్న కార్యక్రమాల ద్వారా నేర్పించారు. 6 నుంచి 9వ తరగతుల విద్యార్థులు సమ్మర్ క్యాంపుకు రావాలని సూచించారు. విద్యార్థులకు ఆటపాటలతో పాటు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంపు ద్వారా కంప్యూటర్ ,యోగ ,ఆటలు, పాటలు విద్యార్థి యొక్క సామర్థ్యాల అనుగుణంగా ఉంటాయన్నారు.

# కష్టజీవులకు అండగా ఎర్రజెండా




మద్దూరు/మేజర్ న్యూస్... కష్టజీవులకు, కార్మిక కర్షకులకు అండగా నిలబడేది ఎర్రజెండా సిపిఐ మాత్రమేనని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన 30మంది ఏఐటీయూసీ, సీపీఐలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ 2వ మహాసభ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ లు హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 10 లక్షలు ఎకరాలు భూములు పేదలకు పంచి వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. ఆనాడు కార్మికులు 8 గంటల పని దినానికై అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా కాల్పుల్లో కార్మికులు నేలకొరిగి కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండా అని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి ప్రాణాల అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి కార్మికులను బానిసలు చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను అప్పనంగా తన అణువాయులకు దోచిపెడుతున్న మోడీకి కార్మికవర్గ పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి కాలం దగ్గర పడిందని కార్మికులను ప్రజలను మరింత చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.గ్రామ శాఖ కార్యదర్శిగా ముస్త్యాల సిద్ధులు, సహాయ కార్యదర్శులుగా ఇర్రి బాల్ రెడ్డి, చల్ల నర్సిరెడ్డి, కోశాధికారిగా గట్టు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా మోకు కనకారెడ్డి, బస్వరాజు పర్శరాములు, చింతల సత్తయ్య, ముస్త్యాల రమేష్, ముస్త్యాల రవి, కౌన్సిల్ సభ్యులుగా గోలిపల్లి కరుణాకర్ రెడ్డి, గట్టు నర్సయ్య, తొడెంగల అంజయ్య, సింగారపు పోశయ్య, ముస్త్యాల సిద్దయ్య, బసవరాజు పర్షరాములు, చిలుక ప్రశాంత్, మోకు బాల్ రెడ్డి, బేజాడి దుర్గారెడ్డి, ముస్త్యాల భాస్కర్, ముస్త్యాల రవి, ముస్త్యాల రాజనర్సు, చల్ల నర్సిరెడ్డి, శనిగరం ఎల్లయ్య లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తుప్పతి రాజు, నంగి అనీల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించుకోవాలి

**◆ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు : కాంగ్రెస్ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి**

కొండాపూర్ మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని రైతులకు మేలు చేసే విధంగా దీర్ఘకాలిక భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు అనుగుణంగా రూపొందించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు మండలంలోని రైతులందరూ రెవెన్యూ గ్రామసభలలో పాల్గొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. సోమవారం తమ సొంత గ్రామమైన మునిదేవుని పల్లిలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో భూ సమస్యలు ఉన్న రైతులందరూ దరఖాస్తు చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. కొండాపూర్ మండలం తో పాటు తమ గ్రామంలో భూభారతి గ్రామ-సభ నిర్వహించినందుకు



అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ. పీ సీ సీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి : కలెక్టర్

**✦ ప్రజావాణిలో ( 74 ) దరఖాస్తుల స్వీకరణ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో భూ సమస్యలు-23 పింఛన్లు- 04, ఇందిరమ్మ ఇండ్లు-09 ,ఉపాధి ఉద్యోగాల కొరకు-01 ఇతర సమస్యలు -37 మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని.. ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలి

**: జిల్లా అదనపు కలెక్టరు గరిమ అగ్రవాల్**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం రోజున సమీకృత కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపల్స్ , ఆయా శాఖల వెల్ఫేర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాలల వారిగా సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టీ చదివించాలని తెలిపారు. చేర్యాల, దుబ్బాక, మీర్దొడ్డి,



కోహెడ మండలాల్లో గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులు ఎక్కువ జాయిన్ అవుతారనీ ఎక్కువ అడ్మిషన్ వచ్చే గ్రామాలను గుర్తించి బస్సు సౌకర్యం కోసం ఆర్టిసి రీజనల్ మేనేజర్లు మెదక్, కరీంనగర్, జనగాం లకు లెటర్ పెట్టీ బస్సు సౌకర్యం అందిస్తే ఎక్కువ విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

టీచర్స్, స్టూడెంట్స్ రెగ్యులర్ గా హాజరు, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో మీటింగ్ పెట్టాలి. అధ్యాపకులకు ఒక టార్గెట్ ఫిక్స్ చెయ్యాలని 10 రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున ఎక్స్ట్రా ఎఫెక్ట్ పెడితేనే రిజల్ట్ వస్తుంది. వచ్చే సంవత్సరం నుండి అన్ని కళాశాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ ఇంప్లిమెంట్ చేయబడుతుంది. గవర్నమెంట్ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయి. అన్ని హాస్టల్ లలో విద్యార్థులు ఎక్కువ శాతం చేరే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పనిసరి అద్దె భవనాలలో అగ్ని మాపక యంత్రాలు ఉండి ప్రతి సంవత్సరం చెక్ చెయ్యాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలిపారు. జగదేవ్ పూర్, మద్దూరు, దుల్మిట్ట మండలం లో ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహాలు నూతనంగా ఎస్సీ హాస్టల్ ప్రారంభించనున్నారని హాస్టల్ లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాసరెడ్డి, డిబిసీడీవో నాగరాజమ్మ, డిఎండబ్ల్యూఓ ఎస్ కే అహ్మద్, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 993,994 లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరగడంతో రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సోమవారం నిర్మాణాలను నేలమట్టం చేశారు, తహసిల్దార్ మాట్లాడుతూ.... ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ భూములు అమ్మిన- కొన్న -నిర్మాణాలు చేపట్టిన కేసులు నమోదు చేస్తామని- రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. సర్వే నంబర్ 993 లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సమాచారం రావడంతో జెసిబి లతో నేలమట్టం చేశారు,ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు- సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ .మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం లో వీర జవాన్ మురళి నాయక్‌కు గ్రామస్తుల నివాళి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పటాన్చెరువు నియోజకవర్గం విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యువకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్తూపం వద్ద జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాలతో యువకులు వీర జవాన్ మురళి నాయక్ త్యాగాన్ని జై జవాన్ అంటూ స్మరించుకున్నారు. పాకిస్తాన్ దుష్ట బుద్ధిని యుద్ధంతోనే తరిమి కొట్టాలని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు. భారత సైన్యానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గయ్య, గణేష్, రమణ సింగ్, రాజు గౌడ్, మల్లేష్, రామకృష్ణ, లింగం, రాజు, భాస్కర్, హరిందర్, మహేందర్ గౌడ్, నరసింగరావు, భానుచందర్, కుమార్, వినోద్, నాగరాజు, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

✦ ఎన్ హెచ్-65 విస్తరణపై సమీక్ష సమావేశం

✦ బీహెచ్ఈఎల్ రోడ్ నుంచి పోతారెడ్డిపేట వరకు హైవే విస్తరణ.ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి 65 విస్తరణ పనులపై సమీక్ష సమావేశం జరగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ..జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. బీహెచ్ఈఎల్ రోడ్ నుంచి పోతారెడ్డిపేట వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు.జాతీయ





రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు.జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని,జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు.
జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, ఎన్ హెచ్ ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు

## - మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి అధికారుల ఆదేశించిన కలెక్టర్ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిది : దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతు న్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ధ్యాన్చంద్ చౌరస్తా దగ్గర ఉన్న ఎంఈఓ ఆఫీస్ కార్యాలయం దగ్గర ఉన్న భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా భవిత కేంద్రం వెలుపల బయట కలియ తిరిగి కేంద్ర నిర్వహణ తీరు దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవలు నిర్వాహకులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ భవిత సెంటర్లో ప్రతి సోమవారం నరాలు బలహీనత దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నామని, దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన, అందిస్తున్నామని, భవితా కేంద్రం ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 04 భవిత కేంద్రాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా భవిత విభాగాలు కలవని వీటన్నిటికీ సుందరీకరణకు మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించినట్లయితే త్వరితగతిన వసతులు కల్పించి దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు కే శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అతివేగంగా వస్తున్న వాహనం ఢీ

## - ఇద్దరు ఉపాధి కూలీలు మృతి

దుబ్బాక మేజర్ న్యూస్: అతి వేగంగా వస్తున్నా కారు ఢీకొని ఇద్దరూ ఉపాధి కూలీలు మృతి చెందిన సంఘటన దుబ్బాక నియోజకవర్గం లోని పో తరేడ్డిపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దేవవ్వ రామవ్వలు రోజులాగే ఉదయం ఉపాధి హామీ పథకం కింద జరిగే పనులకు బయలుదేరారు. ఈ క్రమంలో అతివేగంగా వస్తున్న వాహనం ఢీకొని ఇద్దరు మహిళ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. తోటి మహిళ కూలీలు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని కారు డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. మృతుల కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భూంపల్లి ఎస్సై తెలిపారు.




# మోటార్ సైకిల్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఐదు మోటార్ సైకిల్ లను దొంగిలించిన వ్యక్తిని సోమవారం రోజున సిద్ధిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ఎస్ఐ నవత సిబ్బందితో కలిసి ఉదయం 9.00 గంటలకు జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ టీ జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా శనిగరంశ్రీకాంత్ తండ్రి నారాయణ వయస్సు 30 సంవత్సరాలు ,నివాసం రామక్కపేట గ్రామం,దుబ్బాక మండలం ,సిద్ధిపేట జిల్లా వాసి ఒక బైక్ పై రాగానే సంబంధించిన పేపర్స్ చూపించమని అనగానే మోటార్ సైకిల్ వదిలి పెట్టీ పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా నిందితుడు బైకులు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు సిద్ధిపేట ఏసిపి మధు తెలిపారు. గత సంవత్సరం మే నెలలో సిద్దిపేట ఏరియా హాస్పిటల్ పార్కింగ్ నుండి ఇట్టి బైకును దొంగతనం చేసినాను నడుపుకుంటున్నానని , ఈ సంవత్సరం జనవరిలో సిద్దిపేట కోటిలింగాల టెంపుల్ ముందు పార్కు చేసిన AP36 A 1586 ,ఈ నెల 03 న సిద్దిపేట రైతు బజార్ నందు పార్కు చేసి ఉన్న TS 36 F 8213 నెంబర్ గల TVS రాడాన్ బైక్ ను, ఈనెల 10 న సిద్దిపేట రైతు బజార్ నుండి TS 364539 నెంబర్ గల హెూండా షైన్ బండిని, దుబ్బాక హబ్సిపూర్ చౌరస్తా వద్ద పార్కు చేసిన స్ప్లెండర్ AP10 AN 6920 బైక్ ని దొంగలించినట్లు నేరస్థుడు అంగీకరించినట్లు ఏసిపి తెలిపారు. ఎక్కువ రేటుకు కోసం బైకులను ఇంటిలో దాచి పెట్టినానని చెప్పగా అతని స్వగ్రామానికి వెళ్లి 5 బైకులు స్వాధీనం చేసుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.బైకుల విలువ 2,55,000 ఉంటుందన్నారు. పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఏసిపి ఒక ప్రకటనలో తెలిపారు. పై నేరస్తుని మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసిన కేసులలో దుబ్బాక పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. పై నిందితున్ని పట్టుకోవడంలో సీసీ కెమెరాలు టెక్నాలజీ ద్వారా ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ఎస్ఐ నవత, పోలీస్ సిబ్బంది భూమలింగం, శరత్ బాబు, భూమలింగం, శేఖర్, రామకృష్ణ కీలకపాత్ర వహించడం జరిగిందని త్వరలో అందరికీ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డు అందజేస్తామని ఏసిపి తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు కూడా మోటార్ సైకిల్ పార్క్ చేసేటప్పుడు సెంటర్ లాక్ హ్యాండిల్ లాక్ తప్పకుండా వేయాలని సూచించారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటున్న గ్రామస్తులు పక్క గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న వీరన్నపేట



చేర్యాల ,మేజర్ న్యూస్ : వీరన్నపేట గ్రామంలోని నిరుపేద ఎరుకల(ఎస్టీ)కులానికి చెందిన దేవరాజు రాజు అనారోగ్యంతో ఆదివారం రాత్రి సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చనిపోయాడు. కనీసం పూట గడవని స్థితిలో మరణించడం తో బాధిత కుటుబానికి వీరన్నపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలను తలో చెయ్యి వేయాల్సిందిగా కోరడంతో వెంటనే స్పందించిన గ్రామస్తులు వారికి తోచినంత సహాయం చేయడంతో దహన సంస్కారాలు సజావుగా జరిగాయి.ఇంతకు మునుపు కూడా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చాలా మందికి గ్రామ ప్రజలు తోచినంత సహాయం చేసి వారి కుటుంబాలకు అండగా ఉంటూ పక్క గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ప్రతి గ్రామంలో బడిబాట ప్రచారం నిర్వహించాలి

**– మండల విద్యాధికారి యం మాధవరెడ్డి – విద్యార్థుల నమోదు పెంపుకై ఉపాధ్యాయులు కృషి చేయాలి**
**– పాఠశాలలో విద్యార్థులకు ఉన్న ఉచిత సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు చెప్పాలి**

గజ్వేల్, మేజర్ న్యూస్ : బడి బాట ప్రచారం కై జగదేవపూర్ లో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యం మాధవరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు మన లక్షమని ప్రతి శుక్రవారం నిర్వహించే పేరెంట్స్ మీటింగును ఉపయోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియక పోవడం వల్లే ప్రైవేట్ కు పంపిస్తున్నారని అందుకే మన పాఠశాలలో లభించే అన్ని సౌకర్యాలను గ్రామాలలో ప్రజలకు తెలియజేయడం కోసం బడిబాటను కార్యక్రమమును నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న పిల్లలంతా వారి స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పని చేయాలనీ కోరారు. ఈ సంవత్సరం మన పాఠశాలల్లో ప్రవేశ పెట్టె కంప్యూటర్ విద్య గురించి ప్రచారం చేయాలనీ అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావ గురించి ప్రచారం చేస్తూ, ఉత్తమ నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తామని హామీ ఇస్తూ పాఠశాల పై నమ్మకం కలిగేలా కార్యక్రమాలు రూపొందించుకొని బడిబాటకు వెళ్ళాల్సిందిగా కోరారు.



ఇట్టి కార్యక్రమంలో జగదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, జి హెచ్ యం లు శ్రీనివాస్ స్వామి, మాధవరెడ్డి, అనసూయ, శ్రీనివాస్, నరేందర్, సరోజ, మరియు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్, సత్యం, గోపికల, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం

***అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస మల్లేష్ గౌడ్***

కొల్చారం కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాత జమదగ్నిల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాత ఆలయ ప్రాంగణంలో రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కనులవిందుగా శ్రీ రేణుకా మాత జమదగ్నిల కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ ఆలయ పూజారి కృష్ణ శర్మ మంత్రోచ్ఛాహారణలతో కళ్యాణ మహోత్సవం జరుగగా కళ్యాణం పై గౌడ సంఘ సభ్యులు పాల్వంచ సభిత శ్రీధర్ గౌడ్ దంపతులు కళ్యాణం పై కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం అమ్మ వారికీ ఆలయ పూజారి చల్లూరి కృష్ణ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నల్గొండ చౌటుప్పల్ కు చెందిన అనిత శేఖర్ గౌడ్ లు అమ్మ వారికీ బంగారు ముక్కు పుడక ను అందజేశారు. కళ్యాణ మహోత్సవంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లుపాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, శివ కుమార్ గౌడ్ , గౌడ సంఘ సభ్యులు రామకృష్ణ గౌడ్, దుర్గ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు పంతులు హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్, అరుణ్ గౌడ్, మలావత్ అంజా, కురుమ మానయ్య, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెల్మకన్నె రాజేందర్, గుండం శంకర్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రామా గౌడ్, పాపా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్, గణేష్ గౌడ్, నారగౌడ్, శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్, క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు జూలకంటి సంగమేశ్వర్, ప్రభాకర్, దేవన గారి శేఖర్, సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# కారు ప్రమాదం లో ఇద్దరు మహిళల మృతి



దుబ్బాక మేజర్ న్యూస్: అక్బర్ పెట్ భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో సోమవారం రోజున ఉదయం ఉపాధి హామీ పనికి పోయి వస్తుండగా కార్ ప్రమాదం లో మృతి చెందిన బ్యాగరి చంద్రవ్వ గోప దేవవ్వ కుటుంబాలని పరామర్శించిన టిపిసిసి సీనియర్ నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి. వారి ఇరు కుటుంబాలకి 10,000 వేల ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వ పరంగా అన్ని వేళలా ఆదుకుంటామని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమం లో అక్బర్ పెట్ భూంపల్లి మండల ఎం పి డి ఓ ఉపాధి హామీ పి డి ఆఫీసర్ సిద్దిపేట్ అర్ డి ఓ సిద్దిపేట్ రూరల్ దుబ్బాక సీఐ శ్రీనివాస్ దుబ్బాక అక్బర్ పెట్ భూంపల్లి ఎస్ఐ లు గంగారాజు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్ ఖాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ పెర్క మాధవ్ శేరుపల్లి స్వామి నగరం రవీందర్ రెడ్డి చంద్ర సాగర్ ఎం పి టి సి కమలాకర్ దయాకర్ రెడ్డి బ్యాగారి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు స్వాధీనం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను సిద్దిపేట జిల్లా టాస్కోర్స్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకొని మద్దూర్ పోలీసులకు అప్పగించారు. దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మద్దూర్ ఏఎస్ఐ సదాశివరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధుసూదన్ మాట్లాడుతూ బైరాన్ పల్లి గ్రామంలో ఎర్రబచ్చల మల్లేశం అక్రమంగా అదే గ్రామానికి చెందిన వంటేరు రాజిరెడ్డి ఖాళీ స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన 7 ట్రాక్టర్ల ఇసుక డంపును జిల్లా టాస్కోర్స్ అధికారులు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని తమకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, అనిల్ కుమార్, మద్దూర్ పోలీస్ సిబ్బంది రవి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ వేణు గోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

తొగుట, మేజర్ న్యూస్ : మండలంలోని వెంకట్రావుపేట లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో రాయారావు అరుణ – రఘుపతి రావు, ఆలయ భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి – రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు జీడికంటి రాజు చార్యులు ఆధ్వర్యంలో రూత్వికులు ఉదయం హోమం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయం నుండి శ్రీ వేణుగోపాల స్వామి వారిని మంగళ వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవం అశేష భక్త జనుల మధ్య కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు.. అర్చకులు కళ్యాణ విశిష్టతను వివరించారు.. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమం కు హాజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు అర్చకులు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికి, . ఘనంగా సన్మానించారు..దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తొగుట సి ఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్ రావు, జీడిపల్లి రాంరెడ్డి లు కళ్యాణోత్సవ కార్యక్రమం కు హాజరవగా, వారిని ఆర్చకులు ఘనంగా సన్మానించారు.. సాయంత్రం నిర్వహించిన స్వామి అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..మంగళవారం ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# ఘనంగా పార్వతీ దుబ్బరాజేశ్వర కళ్యాణం







దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గములోని అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చౌధర్ పల్లి గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ పార్వతి దుబ్బ రాజేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి రోజున స్వామివారి కళ్యాణం నిర్వహిస్తుంటారు. పౌర్ణమికి ముందు రోజు నుంచి పౌర్ణమి మరుసటి రోజు వరకు మూడు రోజులపాటు త్రయాహ్నిక దీక్షతో కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, ప్రధాన అర్చకులు దుబ్బరాజం శర్మ తెలిపారు. ఉత్సవాలలో మొదటి రోజున స్వామివారికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, నందీశ్వర సేవ, చండీ హోమము తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండవ రోజు స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా చౌధర్ పల్లి గ్రామ శివారులోని గుట్ట నుంచి స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. దుబ్బరాజేశ్వర స్వామి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మంటపంలో స్వామి వారి దివ్య కల్యాణోత్సవం నిర్వహించారు. ప్రముఖ శైవాగమ పండితులు శానగొంది శివకిరణ్ బృందం వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజైన మంగళవారం నాడు స్వామివారి రథోత్సవం ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహిస్తామని దుబ్బరాజం శర్మ తెలిపారు. మహదాశీర్వచనము ఋత్విక్కులకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాత్రి స్వామివారికి పవళింపు సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా తమ సంపూర్ణ సహకారాన్ని అందించిన దుబ్బరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్టు స్వామి వారి భక్తులందరూ ముమ్ముందు కూడా ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని ప్రధానార్చకులు దుబ్బరాజం శర్మ విజ్ఞప్తి చేశారు.

# గజ్వేల్ పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుద్ధ పౌర్ణమి వేడుకలు : ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండల పరిధిలోని కోమటి బండ గ్రామంలో సోమవారం బుద్ధ పౌర్ణమి వేడుకలను పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పాల్గొని బుద్ధుడి విగ్రహానికి పూలమాల వేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బుద్ధుడు సూచించిన అష్టాంగ మార్గాల ద్వారా మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞానం లభిస్తుందన్నారు నేటి మానవాళికి ఆదర్శప్రాయునుడు అన్నారు. సంపూర్ణ ఆరోగ్యకర జీవితానికి యోగాసనాలు ధ్యానం దివ్య ఔషధంగా పనిచేస్తాయన్నారు. ట్రస్టు నిర్వాణకు కోసం స్థలం బహుకరించిన కర్నాల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పి నర్సింలు, బాల్ రెడ్డి, రాజిరెడ్డి, డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ బి.అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందినందున సోమవారం మునిదేవుని పల్లి, గుంతపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు భూభారతి,భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో ఏర్పాటుచేసే భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామస్థాయిలో భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు ఇట్టి దరఖాస్తులను భూ భారతి ఆక్ట్ 2025 ప్రకారం సమస్యలు పరిష్కరించబడును మండల పరిధిలోని మునిదేవుని పల్లి. గుంతపల్లి గ్రామాల్లో భూ భారతి కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తు తో పాటు జతపరిచ వలిసిన పత్రాలు పట్టాదారు పాసుబుక్, కొత్త పాసుబుక్, రిజిస్టర్ డాక్యుమెంట్, కోర్టు ఉత్తర్వులు, ఆధార్ కార్డు, ఇతర ఏమైనా భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నట్లయితే జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకున్నారు నెల రోజుల్లో దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్. ఎంపీడీవో శ్రీనివాస్. ఆర్ ఐ రాజు. కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి. విట్టల్ రెడ్డి గ్రామస్తులు రైతులు. అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరబద్రియ సంఘం నూతన అధ్యక్షుల పరిచయ వేదిక




రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు పట్టణంలోని మల్టీ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు వీరబద్రియ సంఘం యొక్క నూతన అధ్యక్షుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ మెట్టు కుమార్ యాదవ్ ఆదర్శ్ రెడ్డి మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆగుళ్ల మల్లేష్ కార్యనిర్వాహ అధ్యక్షులు గవ్వ పెద్ద అంకయ్య ప్రధాని కార్యదర్శి గట్టు శ్రీకాంత్ కోశాగారిగా గట్టు చిన్న సాయిలు ముఖ్య సలహాదారులు గట్టు నరసింహ ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి అధికారులు కలిసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ :జలమండలి ప్రధాన కార్యాలయం లో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి తో భారతి నగర్ డివిజన్ లో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యల పై కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ,పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి కలిశారు.డివిజన్ లో సుమారు 2 కోట్ల తో డ్రైనేజ్ పైపులైన్లు లకు కొత్త ప్రతి పాదనలు ఇవ్వడం జరిగింది.అలాగే రామచంద్రపురం మెయిన్ రోడ్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో ఇటీవల నేషనల్ హైవేస్ రోడ్ వెడల్పు లో భాగంగా డ్రైనేజ్ లైన్ ను స్టార్మ్ వాటర్ డ్రైన్ లో కలపడం తో కాలనీ లో తీవ్ర డ్రైనేజ్ సమస్య ఉంది అని తెలిపారు.

నేషనల్ హైవేస్ రోడ్ సమాంతరంగా డ్రైనేజ్ పైప్లైన్ లకు 2 కోట్ల పనులకు మంజూరు చేయాలని వారు కోరారు.మ్యాక్ సొసైటీ,ఎల్. ఐ.జీ కాలనీ,ఫెన్సింగ్ ఏరియా లో డ్రైనేజ్ సమస్య ఉంది అని తెలుపుతూ సుమారు 2కోట్ల ప్రతిపాదనలకు మంజూరు చేయాలని కోరారు.మ్యాక్ సొసైటీ కాలనీలో పెండింగ్ లో ఉన్న మంచినీటి బిల్లులు ఓటిస్ స్కీమ్ ఒకేసారి సెటిల్ మెంట్ చేసి డబ్బులు కట్టిన,వాటర్ బిల్లు వస్తున్నాయని, వాటిని త్వరగా మాఫీ చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.జలమండలి ఏం.డి గారు సమాదానమిస్తూ అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ గారికి వివరించారు.

# బాలవిహార్ పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ సండే మార్కెట్ వద్ద ఉన్న బలవిహార్ పార్క్ అభివృద్ధి పనులు చివరిదశలో ఉన్న సందర్భంగా గ్రీనరీ గా చెయ్యడానికి యూబిడి డిపార్ట్మెంట్ ద్వారా గ్రీనరీ అభివృద్ధి చెయ్యడానికి యూబిడి మేనేజర్ మానసా గారితో కలిసి గ్రీనరీ ఎలాగ చెయ్యాలి అని ఎంఎం మొక్కలు నాటాలో బాలవిహార్ పార్క్ లో చర్చించి,నూతన ప్రతిపాదన చెయ్యాలి అని స్థానిక కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఆదేశించడం జరిగింది.అలాగే జిహెచ్ ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ సురేష్,ఏఈ దివ్య తేజ అధికారులతో మాట్లాడి ఇంజనీరింగ్ విభాగ ద్వారా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులలో భాగంగా కాంపౌండ్ వాల్ పైన గ్రిల్ పెట్టడానికి పలు డిజైన్ లో చూసి చర్చించి,ఎంపిక చేసిన కార్పొరేటర్ గారు.నెల రోజులలో సుందరమయిన పార్క్ గా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తెస్తా అని కార్పొరేటర్ తెలిపారు.వారితో మాజీ ఎఎంసీ డైరెక్టర్ ఐలాపురం ఐలేష్,పీటర్,ఎల్వర్తి మల్లేష్,సామ్రాట్,హన్మంతు,బైకన్ నవీన్ యాదవ్,రాజు,రవి,ఖాజా,శ్రీకాంత్ తదితరులు.

## గత ధరణి లో సాంకేతిక నిషేధిత భూమి

# నేటి భూ భారతిలో రైతు సొంత భూమి

◆ ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
◆ ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి.
◆ సంతోషం వ్యక్తం చేసిన రైతు ,రైతు కుటుంబ సభ్యులు.



కలెక్టరేట్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చునూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టా భూమి ఉంది.అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది.ఆ రైతు సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాసంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు.ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టం తో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరింపజేశారు. పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురిలి రైతుకు అందజేశారు.2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉదన్నారు జిల్లా కలెక్టర్ గారికి రైతు బేగారీ చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు కలెక్టర్

● నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ● ఎస్సీ కాలనీ నీటి సమస్యపై సత్వర పరిష్కారానికి చర్యలు.

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

చిలిపిచేడ్ మేజర్ న్యూస్ ....జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం చిలిపి చేడ్ మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సు గౌతపూర్ గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు.ఎస్సీ కాలనీ నీటి సమస్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద చిల్పి చేడ్ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధిత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 13 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు.

హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. దరిపల్లి సంతోష వికలాంగురాలు



ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు అవకాశం కల్పించాలని కలెక్టర్కు విన్నవించారు. అర్హత మేరకు చర్యలు చేపడతామని చెప్పారు.

ఎస్సీ కాలనీలో నీటి సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సహదేవ్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

◆ ప్రజావాణి లో కలెక్టర్ క్రాంతి వల్లూరు ◆ ప్రజావాణిలో ( 73 ) దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్ మేజర్ న్యూస్....ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ తెలిపారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లురెవెన్యూ మాధురి, చంద్ర శేఖర్, డిఆర్ఓ పద్మజారాణి, ఇతర అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు.

**బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అనుసరించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు అన్నారు.బయోమెట్రిక్ హాజరు కోసం ఇంకా రిజిస్టర్ చేసుకొని అధికారులు ఎవరైనా ఉంటే త్వరగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు.బయోమెట్రిక్ హాజరు అనుసరించకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు.ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్, రాంపూర్ ,నందగోకుల్, బచ్చు రాజు పల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను మండల వ్యవ సాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి మాట్లాడుతూ కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వ హకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిసోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రామాణికం కొరకు ప్రతి ఒక రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దీనికోసం రైతులు పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్ లింకు గల మొబైల్ ఫోను తీసుకొని మండల విస్తీర్ణ అధికారులకు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు
## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం ఊట్ల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయ రెండవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే ఆలయంలో అయ్యప్ప స్వామికి గ్రామస్తులు వేదమంత్రాలతో అభిషేకాలు అలంకరణ పడిపూజలను ఘనంగా నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు జాంగిర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, యాదగిరి, సాయి బాబా,రవీందర్, శ్రీనివాస్, మధు, వీరయ్య, లక్ష్మణ్, మహేష్, సత్యనారాయణ రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

గజ్వేల్ మేజర్ న్యూస్.: గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎం.వో డాక్టర్ రాము పాల్గొని మాట్లాడుతూ.. నర్సుల సేవలు చాలా ప్రధానమైనవని రోగులకు ఒక తల్లిగా ఒక చెల్లి, అక్కగా రోగిని చీదరించుకోకుండా వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నిస్వార్థ సేవతో ఆప్త మిత్రులుగా సేవలందించుటలో ఆదర్శప్రాయులని కొని అడిగారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి హాస్పిటల్ స్టాప్ అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డాక్టర్ అనిత, డీజిఓ సూర్య ప్రకాష్, అనిస్టేసియా నర్సింగ్ సూపరెండెంట్ స్వరూప రాణి, సువర్ణ, ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, మోహన్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మహారాజ్, భాను, హెడ్ నర్సెస్ విజయలక్ష్మి, నిర్మల, జగదాంబ, వకుళాదేవి, నర్సింగ్ ఆఫీసర్స్ రాజేశ్వరి, స్వాతి, శారద, శశికళ, షాహిన్, రాజేష్, మేరి పుష్పలతా, నజీర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, జోసఫ్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎక్స్రే టెక్నీషియన్ జావీద్, వైద్య సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.